**<u>మొజాంబిక్ విదేశాంగ శాఖ మరియు అంతర్జాతీయ సహకార మంత్రి భారత్ పర్యటన (నవంబర్ 23-29, 2014)</u>**

నవంబర్ 23, 2014

భారత విదేశాంగ శాఖ మంత్రి ఆహ్వానం మేరకు , మొజాంబిక్ విదేశాంగ శాఖ మరియు అంతర్జాతీయ సహకార మంత్రి , గౌ. ఒల్దెమీరో బలోయి భారత్ లో నవంబర్ 23-29 లలో పర్యటించనున్నారు. ఆయనతో పాటు మొజాంబిక్ విదేశాంగ శాఖ నుండి వున్నతాధికారుల బృందం కూడా వస్తున్నది.

ఈ పర్యటనలో , శ్రీ బలోయి విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతారు మరియు ఇతర సమావేశములు హాజరవుతారు. ఆయన ఇంకా "మొజాంబిక్ విదేశాంగ విధాన కోణాల" అంశము పై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ (ICWA) లో ప్రసంగిస్తారు.

భారత్ మరియు మొజాంబిక్ దగ్గరి స్నేహపూర్వక బంధాలు కలిగివున్నాయి. 2013-14 లో యూఎస్ $ 1.5 బిలియన్లకు పైగా ద్వైపాక్షిక వ్యాపారము తో , భారత్ మొజాంబిక్ యొక్క మొదటి ఐదు పెద్ద వ్యాపార భాగస్వాములలో వున్నది. 2004-2013 ల మధ్యలో యూఎస్$ 639.44 మిలియన్ ల కన్సెషనల్ లైన్ ఆఫ్ క్రెడిట్ అందుకొని , మొజాంబిక్ భారత్ నుండి అత్యధిక లైన్ ఆఫ్ క్రెడిట్ పొందుతున్న వారిలో మూడవ స్థానములో వున్నది. మొజాంబిక్ కు భారత్ ఒక పెద్ద పెట్టుబడి భాగస్వామి కూడా. ఎనర్జి రంగముతో కలుపుకొని , అనేక భారత్ ప్రభుత్వ రంగ మరియు ప్రైవేట్ రంగ సంస్థలు మొజాంబిక్ లో పెట్టుబడులు చేసివున్నాయి . ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోపెరేషన్ ( ITEC) క్రింద , అనేక మొజాంబిక్ నిపుణులు భారతీయ సంస్థలలో శిక్షణ పొందారు. ఇంకా , అనేకమంది మొజాంబిక్ విద్యార్థులు భారతీయ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

రెండు దేశాలు ముఖ్యమైన అనేక ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఒకే అభిప్రాయాన్ని పంచుకుంటున్నాయి. సంస్కరించబడ్డ UN భద్రత మండలిలో భారత్ యొక్క అభ్యర్ధిత్వానికి మొజాంబిక్ తన సమర్ధన తెలిపింది.

విదేశాంగ మంత్రి బలోయి పర్యటన భారత్-మొజాంబిక్ సంబంధాలు మరింత పెరుగుటకు మరియు బలపడుటకు నూతన చైతన్యాన్ని ఇవ్వగలదు.

న్యూ ఢిల్లీ

నవంబర్ 23, 2013